# రైతులు రోడ్లపై ధాన్యం ఆరబెట్టకూడదు



మహబూబ్ నగర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి రైతులకు కీలక సూచనలు జారీ చేశారు. రోడ్లపై ధాన్యం మారపోసి ఆరబెట్టడం వల్ల వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని హెచ్చరించారు. ప్రత్యేకంగా, ధాన్యంపై నల్ల కవర్లు కప్పడం, వాటిపై రాళ్లు పెట్టడం వంటి చర్యలు రాత్రివేళల్లో వాహనదారులకు పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశముందని సూచించారు. “జిల్లాలో అనేక రహదారులు వ్యవసాయ క్షేత్రాలకు సమీపంలో ఉండటంతో కొందరు రైతులు రోడ్లపైనే ధాన్యం ఆరబెడుతున్నారు. రోడ్డు ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు తెస్తోంది. రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా గ్రామాల్లోని ఆరబెట్టే యార్డులు, ఖాళీ ప్రదేశాలు వినియోగించాలి. ప్రజల భద్రత అందరి బాధ్యత” అని పేర్కొన్నారు.


ప్రజాజ్యోతి

మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి

జోగులాంబ నారాయణపేట

శుక్రవారం 21 నవంబర్ 2025 | పేజీలు : 10







# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని
- గ్రామపంచాయతీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహిస్తాం
- నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,
- సర్పంచ్ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశం






2లో

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్ 20:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలనిరాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు.గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీ అధికారులతో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని,ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్ధవంతంగా అమలు చేయాలని,ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు,అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగరావు,అడిషనల్ ఎస్పీ శంకర్,డిపిఓ నాగేంద్రం, ఎంపీడీవోలు,సంబంధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల నవంబర్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,రాష్ట్ర డి.జి.పి.శివధర్ రెడ్డి,ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు,పోలీసు ఉన్నతాధికారులు,అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబిత అభ్యంతరాలు,పోలింగ్ కేంద్రాలు,రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని,ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని,ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు,అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగరావు,అడిషనల్ ఎస్పీ శంకర్,డిపిఓ నాగేంద్రం, ఎంపీడీవోలు,సంబంధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామపంచాయతీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహిస్తాం**

నాగర్ కర్నూలు నవంబర్ 20(ప్రజాజ్యోతి) స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జిల్లాల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు సూచించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర, ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లు, ఎస్పీలతో స్థానిక సంస్థలఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె మాట్లాడుతూ... గ్రామ పంచాయతీల ఓటరు జాబితా సవరణ, తుది ప్రచురణపై చర్చించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సౌకర్యాలు, సాంకేతిక ఏర్పాట్ల సన్నద్ధతపై అధికారుల అభిప్రాయాలను స్వీకరించారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో భద్రతా ఏర్పాట్లు, కేంద్ర బలగాల మోహరింపు, ఎన్నికల కోడ్ అమలు, ఖర్చుల పర్యవేక్షణ, బ్యాలెట్ పత్రాల సన్నద్ధత, శిక్షణ ఏర్పాట్లపై ప్రధానంగా అధికారులు సూచనలు సలహాలతో పాటు వివిధ జిల్లాల కలెక్టర్లతో సలహాలను స్వీకరించారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని 20 మండలాల పరిధిలో ఉన్న ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనల మేరకు జిల్లాలో సిబ్బంది, భద్రతాపరమైన అంశాలపై తీసుకుంటున్న జాగ్రత్తలు తదితర వివరాలను ఎస్పీ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఓటర్ జాబితా పక్కగా నిర్వహించి ఎన్నికలను సజావుగా నిర్వహించేలా జిల్లాలు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారువీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిప్యూటీ సిఈఓ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తి సిద్ధతతో ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన

**సర్పంచ్ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశం**

మహబూబ్ నగర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పూర్తి సిద్ధతతో ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని సూచించారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, పంచాయతీరాజ్ డైరెక్టర్ మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీ అధికారులతో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించాలని, ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించేందుకు కావాల్సిన కార్యాచరణను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ డి. జానకి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జెడ్పీ సీఈవో వెంకట రెడ్డి, డి.పి.ఓ నిఖిల తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులకు నమ్మి మోసపోవద్దు

## సన్నా వడ్లాలకు 500 రూపాయల బోనస్

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట నవంబర్ 20 (ప్రజా జ్యోతి) ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని, రైతులు దళారులకు నమ్మి మోసపోకుండా పిఏసిఎస్ ఐకెపి కేంద్రాల్లో తమ పంటలను విక్రయించి లాభాలు పొందాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల పిఏసిఎస్ సెంటర్లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రజా ప్రభుత్వ ఏకైక లక్ష్యం అన్నారు. అదేవిధంగా రైతులు దళారుల మాట నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ప్రవేట్





వ్యక్తులకు తమ ధాన్యం అమ్ముకుంటే సన్నా వడ్లకు బోనస్ రాదని, తరుగు తేమ శాతం పేరుతో రైతులకు మోసం చేస్తారని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించాలని సంబంధిత అధికారి సీఈఓ కు ఆదేశించారు. అదేవిధంగా సిసిఐ కొనుగోలు కేంద్రాల వద్ద ఆరుగాలం కష్టించి పండించిన కాటన్ రైతులకు సిసిఐ అధికారులు మ్యాచరింగ్ తక్కువ ఎక్కువ అనకుండా కొనుగోలు చేయాలని సూచించారు. దీంతోపాటు జిన్నింగ్ రైస్ మిల్ వద్ద ప్రైవేట్ వ్యక్తులు పత్తి రైతులకు దోచుకోవడానికి సిద్ధంగా ఉంటారని, ప్రైవేటు వ్యక్తులకు పత్తి అమ్మకుండా సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట బల్మూరు మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య తాజా మాజీ సర్పంచులు, పిఏసిఎస్ చైర్మన్ నర్సయ్య యాదవ్ సీఈవో రాజవర్ధన్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం

### జిల్లా వ్యాప్తంగా "లిసెన్ టు చిల్డ్రన్" కార్యక్రమం విజయవంతం



మహబూబ్ నగర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) జిల్లా పరిధిలో గురువారం అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ సహకారంతో ప్రయోగాత్మకంగా నిర్వహించిన "లిసెన్ టు చిల్డ్రన్" కార్యక్రమం అన్ని మండలాలు, నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలలో మొత్తం 22 కేంద్రాల్లో విజయవంతంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఆర్.వి.ఎం హాల్, మెట్టుగడ్డ కేంద్రాల్లో కార్యక్రమాన్ని కలెక్టర్ విజయేందిర బోయి పర్యవేక్షించారు. కలెక్టర్ బాలబాలికలతో మాట్లాడుతూ పాఠశాల, ఇల్లు, పరిసరాలు, వ్యక్తిగత జీవనంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు, అభిప్రాయాలు, సూచనలు భయం లేకుండా, సంకోచం లేకుండా రాతపూర్వకంగా గాని, ప్రత్యక్షంగా గాని చెప్పాలని సూచించారు. అదే విధంగా, అన్ని ఎంపిడిఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన సజెషన్ బాక్సులలో కూడా విద్యార్థులు తమ సమస్యలు, అభిప్రాయాలు నేరుగా తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమై, విద్యార్థులు అత్యుత్సాహంతో పాల్గొన్నారు. విద్యార్థులు వెల్లడించిన సమస్యలు, సూచనలు, అభిప్రాయాలను వ్రాతరూపంలో, వినికిడి ద్వారా సేకరించి క్రోడీకరించి జిల్లాకు పంపించారు. వెల్లడించిన అంశాలకు అనుగుణంగా సమస్యల పరిష్కార మార్గాలు, బాలల హక్కుల రక్షణ, వేధింపుల నివారణ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పర్యవేక్షక అధికారులు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాల,పాఠశాల అభివృద్ధికి ఐడియల్ సంస్థ పది లక్షల వితరణ

**కొల్లాపూర్ నవంబర్ 20 ప్రజా జ్యోతి** ఆర్ ఐ డి ప్రభుత్వ పాఠశాల,కళాశాలల పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్న రత్నగిరి ఫౌండేషన్కు విరాళం ఐదు లక్షల రూపాయలు అందించిన రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ శాఖ మాజీ అధ్యక్షులు బీసీ రెడ్డి బాల కోటిరెడ్డి ఐ డి ఎల్ సంస్థ ద్వారా రత్నగిరి ఫౌండేషన్ కు అందజేశారు. అందులో భాగంగా రత్నగిరి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టి జూపల్లి అరుణ్ పిలుపుమేరకు కొల్లాపూర్ పట్టణంలోని రాణి ఇందిరాదేవి ప్రభుత్వ బాలుర కళాశాలను ప్రిన్సిపాల్ సుధీర్ మరియు సిబ్బందితో పరిశీలించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని గంట్రావుపల్లి ప్రభుత్వ పాఠశాలకు 5 లక్షల రూపాయలు, కొల్లాపూర్ జూనియర్ కళాశాలకు ఐదు లక్షల రూపాయలతో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని సత్వరం అవసరమయ్యే పనులను నిర్వహిస్తున్నామని రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతువు ధర్మతేజ వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు. రవి,మధు, రత్నగిరి ఫౌండేషన్ సభ్యులు సాయిచరణ్,సురేష్ పాల్గొన్నారు.

## కొల్లాపూర్ అడ్డా మన తెలుగు ముద్దుబిడ్డ డాక్టర్ పగిడాల శ్రీనివాసులకు కొప్పునూర్ గంగపుత్ర సంఘం ఘనస్వాగతం



చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామం గంగపుత్ర సంఘం ఆహ్వానం మేరకు, కొల్లాపూర్ తాలూకా ముదిరాజ్ ముద్దుబిడ్డ, ప్రజాసేవలో అగ్రగామి డాక్టర్ పగిడాల శ్రీనివాసులు గారిని గంగపుత్ర సంఘం పెద్దలు, యువకులు శాలువా కప్పి పూల బొకేతో ఘనంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా, నవంబర్ 21వ తేదీన జరగనున్న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సభను ఘనవిజయం చేయాలని, కొప్పునూర్ గ్రామంలో ఉన్న గంగపుత్ర సంఘ సభ్యులు, పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో కొల్లాపూర్ లో జరగబోయే సభకు హాజరుకావాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు తెలుగు మధు,ఉపాధ్యక్షులు వెంకటయ్య, , పోలమోని కురుమూర్తి,పోలమోని మధు పరమేశు, శ్రీనివాసులు, నారాయణ, బుల్లెట్ శివ, రాముడు, శివకుమార్, , శివుడు, లక్ష్మణ్, కృష్ణ, మురళి తదితర సంఘ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు. గ్రామ గంగపుత్రుల సంగం ప్రజల తరఫున డాక్టర్ పగిడాల శ్రీనివాసులు గారికి, శ్రీనివాసులు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ ఆటో బులోరా బండ్ల స్టిక్కర్ విడుదల చేసిన ఎస్సై కే. రాణి



**పెబ్బేరు / వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంలో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ బండ్ల స్టిక్కర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై పాల్గొని ఆటో యూనియన్ నాయకులతో కలిసి స్టిక్కర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కే. రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ లైసెన్స్ బండ్ల ఫిట్నెస్ ఇన్సూరెన్స్ ఉండాలని అలాగే అతివేగం పోకూడదని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అలాగే ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నీఅమ్మ నిబంధనాలు క్రమం తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు జీపు కురుమయ్య, గౌరవ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల వీరస్వామి, కార్యదర్శి వీరబాబు, కోశాధికారి రాంబాబు గౌడ్, శేఖర్ సాయిబాబు,రవి, సాయి, బాలకృష్ణ,మహేష్, జీప్ రాజు,శివ, ఆకుపోగల రాజు, దేవ శంకర్, రామస్వామి, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికలను చులకన భావంతో చూడవద్దని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తగరం ఉగ్ర నరసింహ మాదిగ హితవు

**-తోటి విలేకరులే విలేకరుల మధ్య చిచ్చులు పెట్టి, ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకోవడం వంటి పరిస్థితులు రావడం కూడా తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్నాయని**

**చిన్నంబావి మండలం: నవంబర్ 20 (ప్రజాజ్యోతి) రిపోర్టర్** పత్రికలను, ముఖ్యంగా దళిత విలేకరులను చులకన భావంతో చూడటం అత్యంత అనుచితమని ఎమ్మార్పీఎస్ దండోరా సీనియర్ నాయకులు తగరం ఉగ్ర నరసింహ హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఫ్రెంట్ మీడియా పాత్ర అపారమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే వేదిక పత్రికలేనని ఆయన పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, దౌర్జన్యాలు బయటకు రావడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అలాంటి పత్రికా బాధ్యతలు నిర్వర్తిస్తున్న దళిత విలేకరులను తక్కువగా చూడటం ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజల గొంతు మీడియా. ఆ గొంతును నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నట్టే" అని నరసింహ స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో కొంతమంది వ్యక్తులు సంపాదకులు, స్థానిక విలేకరులపై పనిగట్టుకుని మాట్లాడటం, మీరు విలేకరులే కాదు అక్రిడేషన్ కార్డు లేదని దళిత విలేకరులను అవమానిస్తున్నారు 16 మంది విలేకరులపై అనవసరమైన కేసులు పెట్టడం వంటి ధోరణులు పెరుగుతున్నాయన్న ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మీడియా స్వేచ్ఛను అణగదొక్కే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. అలాగే తోటి విలేకరులే విలేకరుల మధ్య చిచ్చులు పెట్టి, ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకోవడం వంటి పరిస్థితులు రావడం కూడా తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు.



పత్రికా వర్గాలు కలహాలలో పడితే సమాజానికి తప్పు సందేశం వెళ్లే అవకాశం ఉందని నరసింహ గారు తెలిపారు. విలేకరులు అందరూ కలిసిమెలిసి ఉంటేనే ప్రజల కోసం నిజాయితీగా సేవ చేయగలుగుతారు అని స్పష్టం చేశారు. ఏవైనా అపార్థాలు, వివాదాలు ఉన్నా అవి చర్చల ద్వారా వెంటనే పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. జర్నలిస్టులంతా ఒక తాటిపై నిలిచి, తమ వృత్తి గౌరవాన్ని కాపాడుకుంటూ సమాజానికి న్యాయం చేసే దిశగా ముందుకు సాగాలని తగరం ఉగ్ర నరసింహ పత్రికా ముఖంగా కోరారు.



## పిడిఎస్యు 3వ మహాసభలను జయప్రదం చేయండి

**పిడిఎస్యు మండల అధ్యక్షులు వెంకటేష్**

**దామరగిద్ద నవంబర్ 20(ప్రజాజ్యోతి):** జిల్లా కేంద్రంలో ఈ నెల 22 23 తేదీలో నిర్వహించే పిడిఎస్యు 3వ మహాసభలను విజయవంతం చేయాలని గురువారం దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిస్తూ 3వ మహాసభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు మండల అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందరికీ ఉచితమైన నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వాలు ఆ బాధ్యత నుండి క్రమంగా తప్పుకుంటున్న పరిస్థితి ఉన్నదన్నారు. గత ప్రభుత్వం మొదలుకుని నేటి ప్రభుత్వం వరకు ప్రభుత్వ విద్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. విద్యార్థులకు గత 5సంవత్సరాలుగా కనీసం ఇవ్వాల్సిన స్కాలర్షిప్ రియాబర్స్మెంట్ ను కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. వెంటనే స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ను విడుదల చేసి ప్రభుత్వ విద్యాలయాలలో నాయనమైన విద్యను అందించే విధంగా చర్యలు తీసుకొని ప్రభుత్వ విద్య సంస్థలను బలపితం చేయాలని కోరారు. తదితర సమస్యల పైన దీర్ఘ కాలికంగా పోరాటం చేస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యు) 3వ మహాసభలను అధిక సంఖ్యలో విద్యార్థులు మేధావులు పాల్గొని జయప్రదం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు మండల నాయకులు మహిపాల్ మోహన్ తో పాటు తదితరులు నాయకులు ఉన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు బంగారు అవకాశం.. 23న ఎంపికలు



మహబూబ్ నగర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ఈ నెల 23న కబడ్డీ టోర్నమెంట్కి సంబంధించి క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ జరగనున్నదని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బండారి శాంతి కుమార్, కార్యదర్శి కురుమూర్తి గౌడ్ తెలిపారు. సీనియర్ పురుషులు, మహిళల విభాగాలలో సెలక్షన్లు నిర్వహించబడతాయని చెప్పారు. ఉదయం 9 గంటలకు స్థానిక స్టేడియం గ్రౌండ్లో హాజరు కావాలని అభ్యర్థులకు సూచించారు. ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని, పురుషులు 85 కిలోలలోపు, మహిళలు 75 కిలోలలోపు బరువుతో ఉండాలని స్పష్టం చేశారు. సెలక్షన్ మ్యాట్పై నిర్వహించబడనుందని తెలిపారు.ఈ ఎంపికలో ఉత్తీర్ణులయ్యే క్రీడాకారులు డిసెంబర్ 11 నుంచి 14 వరకు కరీంనగర్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్లో పాల్గొననున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**

బాల్య వివాహాలను నిర్మూలించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని అన్నారు. గురువారం వీపనగండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, బాలికల, బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలికలకు లేదా 21 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలలకు వివాహాలు జరిపిస్తే చట్ట ప్రకారంగా శిక్ష అర్హులు అవుతారని తెలియజేశారు. మైనర్లకు జరిగిన వివాహాలను బాధితులు మేజర్లు అయినా రెండు సంవత్సరాల లోపు వివాహాన్ని రద్దు చేసుకోవడానికి జిల్లా న్యాయస్థానంలో పిటిషన్ వేసుకోవచ్చు అని తెలియజేశారు. మరియు మోటార్ వెహికల్ యాక్ట్, పోక్సో యాక్ట్, మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, కళాశాల ప్రిన్సిపల్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








## వంట గదిలో వంటలను పరిశీలించిన మండల విద్యాధికారి



**కొల్లాపూర్ నవంబరు 20 ప్రజా జ్యోతి.**మండల పరిధిలో ఉన్న పాఠశాలలను రామానం తపురం నరసింగారావుపల్లి సోమశిల పాఠశాలలను మండల విద్యాధికారి ఎంఈఓ పరిశీలించారు ఉపాధ్యాయుల అటెండెన్స్ విద్యార్థుల ప్రగతి ప్రదర్శన మధ్యాహ్న భోజన రుచి ఏ విధంగా ఉందని విద్యార్థులను అడిగి అలాగే మిడ్ డే మీల్స్ టేస్ట్ చేశారు నవంబర్ డిసెంబర్ నెలలో ఉపాధ్యాయులు ఎక్కువగా సి ఎల్ వాడరాదని, హెచ్ఎం లు 70% మాత్రమే సి ఎల్ ఇవ్వాలని సింగిల్ టీచర్ సి ఎల్ పెట్టినప్పుడు ఆక్లస్టర్ .ప్రధానోపాధ్యాయులు టీచర్స్ సహకరించాలని ఆదేశించారు. పాఠశాలకు వచ్చిన ప్రతిటీచర్ విద్యార్థుల పై ద్రుష్టి సరించాలని విద్యార్థుల 3వ.తరగతి మరియు ఆరో తరగతి త్వరలో జరగబోయే నేషనల్ ఎగ్జామ్ సంసిద్ధులు చేయగలరని త్వరలో జాతీయస్థాయిలో పరీక్ష నిర్వహించడం కాబట్టి అట్టి ఎగ్జామ్ లో దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను సంసిద్ధులు చేయగలరని ఉపాధ్యాయులకు సూచనలు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణరెడ్డి,సతీష్,క్రాంతి,నర్సింగరావుపల్లి నాగరాజు, రామకృష్ణకిషన్.ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి ఈశ్వరయ్య అశ్వకు ముస్తకిము సిఆర్పి మొహమ్మద్ అలీ వారితోపాటు ఉన్నారు.

# ప్రమాద ప్రాంతాల గుర్తింపుతో రోడ్డు భద్రతపై దృష్టి
## ఎన్ హెచ్ అధికారులు, పోలీసులు సంయుక్త పరిశీలన

మహబూబ్ నగర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు గురు వారం పోలీసు శాఖ, నేషనల్ హైవే అథారిటీ సంయుక్తంగా పరిశీలన చేపట్టింది. జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, జడ్చర్ల రూరల్ సిఐ నాగార్జున, రాజాపూర, బాలానగర్ ఎస్సైలు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు కలిసి బాలానగర్ బార్డర్ నుండి జడ్చర్ల టౌన్ వరకు ప్రమాద ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు హైవేపై తరచూ ప్రమాదాలు జరిగే పాయింట్లను సందర్శించి, ప్రమాదాలకు కారణమవుతున్న లోపాలను గుర్తించారు. రోడ్డు భద్రతను పెంపొందించేందుకు అవసరమైన మార్పులు, సూచికలు, హెచ్చరికలపై సంయుక్తంగా చర్చించి చర్యలపై నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలుగా ్ల ప్రమాద సూచిక బోర్డుల ఏర్పాటు ్ల రేడియం స్టిక్కర్ల అమరిక డబుల్ స్టెప్ లైన్ల స్పష్టీకరణ ్ల హెచ్చరిక సైన్ బోర్డుల ఏర్పాటు స్పీడ్ నియంత్రణ సూచనల బలోపేతం వంటి చర్యలను అత్యవసరంగా తీసుకోవాలని



సంబంధిత శాఖలకు సూచించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, “ప్రతి వాహనదారుడి భద్రత మా ప్రాధాన్యం. రోడ్డు నిర్మాణంలో లోపాలు, సూచికల సమస్యలు ప్రమాదాలకు కారణమవుతాయి. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించగలం. రోడ్ సేఫ్టీ కోసం అందరి సహకారం అవసరం” అని తెలిపారు.



## స్పెషల్ క్యాంపెయిన్ 5.0 ను చేపట్టాలని

### విద్యా పరిశోధన సంస్థ డిప్యూటీ డైరెక్టర్ రేవతి రెడ్డి

**నాగర్ కర్నూల్ : నవంబర్ 20** ప్రజా జ్యోతి తాడూరు ఉన్నత పాఠశాల,నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,బిజినపల్లి మండలం లింగసానిపల్లి పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ తో కలిసి రాష్ట్ర ఎస్సీఆర్టీ డిప్యూటీ డైరెక్టర్ రేవతి రెడ్డి తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో జరుగుతున్న స్పెషల్ క్యాంపెయిన్ ను పరిశీలించారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత,వివిధ కమిటీల ఏర్పాటు, పాఠశాలల్లో అవసరంలేని వస్తువులన తొలగింపు, స్వచ్ఛమైన తాగునీటి పరిసరాలు,చెత్తాచెదారం తొలగించడం,పాఠశాల పైకప్పులు శుభ్రంగా ఉంచడం మొదలైన అంశాలను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలల్లో అమలవుతున్న పాఠ్యాంశాల అమలు తీరును పరిశీలించి విద్యాశాఖ యాప్లో నమోదు చేశారు. ఉపాధ్యాయుల కోసం వినియోగించే ఎస్ఆర్ఎస్ ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆమె వెంట జిల్లా టెక్స్ట్ బుక్ మేనేజర్ నరసింహులు,తాడూర్ ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, ఆయా పాఠశాల హెచ్ఎంలు ఉన్నారు.

## రైతులకు గోనేసంచులు ఇవ్వాలి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్



**దామరగిద్ద నవంబర్ 20(ప్రజాజ్యోతి):**
దామరగిద్ద మండల పరిధిలోని ముస్తాపేట గడి మునుకన్ పల్లి నర్సాపూర్ లోకుర్తి ఆశన్ పల్లి తదితర గ్రామాల్లో వరి కల్లాల నుండి కొనుగోలు కేంద్రాల వద్దకు తరలించుటకు పాతపద్ధతిలో రైతులకు గోనేసంచులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం ముస్తాపేట గ్రామంలో తెలంగాణ రైతు సంఘం రైతులు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ రైతులకు నేరుగా గన్నీ బ్యాగ్లు ఇవ్వకపోవడం వలన రవాణా చార్జీలు అదనం అవుతున్నాయన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల దగ్గర నాలుబై కిలోల ఆరు వందల గ్రాములు పెట్టి తూకలు వేయాలని నిబంధన ఉన్నప్పటికీ కేంద్రాల నిర్వాహకులు మాత్రం మిల్లుల దగ్గర మాకు తరుగు వస్తదనే నెపంతో మిల్లర్లు కేంద్రాల నిర్వాహకులు కుమ్మొక్కయ్ రైతులను నిలువునా దోస్తున్నారని మండిపడ్డారు. సంబంధిత అధికారులు మిల్లుల దగ్గర వే బ్రిడ్జి కాటలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతులకు ఇబ్బంది కల్గించే పద్దతికి స్వస్తి చెప్పి రైతులకు కల్లాల నుండి ధాన్యాన్ని తరలించుటకు సరిపడా గోనెసంచులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్ కుమార్ గౌడ్ లాలప్ప నరసింహ సాయిలు హన్మంతు బాబు సంజీవ్ గోవిందు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో నెలకొన్న ఎస్సీ, ఎస్టీ సమస్యలను పరిష్కరించాలి

### ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు జిల్లెల్ల రాములు...
### జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత...



కల్వకుర్తి నవంబర్ 20( ప్రజా జ్యోతి): కల్వకుర్తి డివిజన్ పరిధిలో నెలకొన్న ఎస్సీ,ఎస్టీల సమస్యలను అధికారులు త్వరతగతిన పరిష్కరించాలని ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు జిల్లెల్ల రాములు పేర్కొన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన జిల్లాలోని ఎంపీ,ఎమ్మెల్యేలతో నిర్వహించిన ఎస్సీ,ఎస్టీ సమావేశం అనంతరం కల్వకుర్తి డివిజన్ పరిధిలో నెలకొన్న ఎస్సీ,ఎస్టీల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు కలెక్టర్ కు వినతిపత్రం ద్వారా కోరారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు తెలిపారు.

# వృద్ధులను గౌరవించడం ప్రతిఒక్కరి బాధ్యత

### ఐసిడిఎస్ సిడిపిఓ భాగ్యమ్మ...
### అంగన్వాడి కేంద్రంలో వృద్ధులకు అవగాహన కార్యక్రమం...

**కల్వకుర్తి నవంబర్ 20(ప్రజా జ్యోతి):**
వయో వృద్ధులను గౌరవించడం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యతని కల్వకుర్తి ఐసిడిఎస్ సిడిపిఓ భాగ్యమ్మ పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణ సుభాష్ నగర్ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన వయో వృద్ధుల అవగాహన కార్యక్రమానికి కల్వకుర్తి ఐసిడిఎస్ సిడిపిఓ భాగ్యమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ భాగ్యమ్మ 60ఏండ్లు దాటిన వయో వృద్ధులకు శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 60ఏండ్లు దాటిన వయో వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోని వారి పట్ల కన్న తల్లిదండ్రుల లాగా ప్రేమాభిమానాలను చూపాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అలివేలు, వయో వృద్ధులు రాబియాబేగం, జరీనాబేగం, మహేశ్వరమ్మ, లతో పాటు అంగన్వాడి చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



## ఎస్సైగా పదోన్నతి పొందిన హనుమంత్ రెడ్డి



**కల్వకుర్తి,నవంబర్ 20( ప్రజా జ్యోతి)**
కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ఎఎస్సై గా విధులు నిర్వహిస్తున్న హనుమంత్ రెడ్డి ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్టార్లు అలంకరించి హనుమంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. జిల్లాలో క్రమశిక్షణతో, అంకిత భావంతో పనిచేసి పదోన్నతి పొందిన హనుమంత్ రెడ్డి కొత్తగా పొందిన బాధ్యతల్లోనూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించాలని తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



**కల్వకుర్తి నవంబర్ 20( ప్రజా జ్యోతి):**
అమావాస్య సందర్భంగా గురువారం కల్వకుర్తి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యులు గార్లపాటి శ్రీనివాసులు,సంబు ముత్యాలు,లు 600 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల అమావాస్య రోజున ఆర్యవైశ్య మహాసభ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కల్వకుర్తి బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, సభ్యులు కిషన్,అప్పాయిపల్లి శ్రీనివాసులు, గందె రవి, కల్వ రమేష్,బచ్చు దీపక్,లతో పాటు రైస్ మిల్లర్స్,డికార్డు గ్రేటర్స్,కిరాణా అసోసియేషన్ల సభ్యులు ఆర్యవైశ్య విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు



మహబూబ్ నగర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) ఏఐసీసీ కార్యదర్శిగా, ఛత్తీస్‌గడ్ రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా సేవలందిస్తున్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు సంపత్ కుమార్‌కు అభినందనలు తెలియజేసి, ఆయన రాజకీయ ప్రయాణం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మూడ్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, డిసిసి జనరల్ సెక్రటరీ అబ్దుల్ సిరాజ్ ఖాద్రి, 124వ డివిజన్ ఆల్విన్ కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్, మీడియా సెల్ కన్వీనర్ సి. జె. బెన్ హర్, భాను ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న,ఉచిత కంటి చికిత్స శిబిరం

## ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ

నాగర్ కర్నూల్ (టౌన్) : నవంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లావైద్య ఆరోగ్యశాఖ,మరియు జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 27న,(గురువారం) జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102 లో ఉదయం 9:00 నుండి 11:30 వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు, సాధారణ పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి,క్యాటరాక్ట్ పొర గల వారికి మహబూబ్ నగర్ లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి ప్రత్యేకఅంబులెన్సు ద్వార పంపించి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోగులు బి.పి,షుగర్ పరీక్షలు చేసుకుని రిపోర్ట్లు వెంట తెచ్చుకోవాలన్నారు.ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ,ఫోన్ నెంబర్ తమ వెంట తెచ్చుకోవాలని,వివరాలకు 944087655, 7386940480 లో సంప్రదించాలన్నారు.



# పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం ఎప్పుడు

**జర్నలిస్టులకు కొత్త చట్టం జీవో అమలు చేయాలి**

**జర్నలిస్టులకు 15వేల వేతనాలు ఇవ్వాలి**

**రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు మంజూరు చేయాలి**

**టి డబ్ల్యు జెఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు చక్కెర రామచంద్రయ్య**

కొల్లాపూర్ నవంబర్ 20 ప్రజా జ్యోతి. పట్టణ ఎంపీడీవో ఆఫీస్ ఆపోజిట్ గా ఉన్న టి డబ్ల్యు జె ఎఫ్ భవనములో ఫ్రంట్ మీడియా సమావేశం జర్నలిస్టుల సమస్యల పైన మాట్లాడుతున్న టి డబ్ల్యు జె ఎఫ్ నగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు చక్కెర రామచంద్రయ్య,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలికంగా పనిచేస్తున్నది.పాత్రికేయుల అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా కృషి చేస్తున్నది జీవో 239 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందింది వేలాది మంది సభ్యత్వం కలిగిన ఫెడరేషన్ సుదీర్ఘంగా పెండింగ్లో ఉన్న ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్కార్డులు, రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం తదితర సమస్యలపై ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నది. వినతిపత్రాలు దరఖాస్తులు ఇస్తూ ముఖ్యమంత్రి, మంత్రులు కలెక్టర్ల దృష్టికి తెస్తున్నది ఇండ్లస్థలాల సమస్య ఏండ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి



ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్లోని వేయి మంది జర్నలిస్టులకు ఇండ్లస్థలాలను కేటాయించింది అందుకు ప్రభుత్వానికి సీఎం రేవంత్రెడ్డి కి అశేష జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు దన్యవాదాలు కాగా సుప్రీంకోర్టు తీర్పుతో సమస్య మళ్ళీ మొదటికొచ్చింది ఈనేపథ్యంలో జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావాల్సిన అవసరంఉంది.హైదరాబాదోపాటు మున్సిపల్ కార్పొరేషన్లు జిల్లా కేంద్రాలు నియోజకవర్గ మండల కేంద్రాల్లో నివాస సౌకర్యం లేక అనేక ఇబ్బందులు కష్టాలు పడుతున్నారు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వడం ద్వారా సమస్యను శాశ్వతంగా రాష్ట్ర ప్రభుత్వము పురస్కరించాలని టి డబ్ల్యు జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు చక్కెర రామచంద్రయ్య మాట్లాడారు.అక్రిడిటేషన్లు గత ఏడాదిన్నర కాలంగా రెన్యూవల్ చేస్తూ స్టిక్కర్లతో నడుస్తున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 వేల అక్రిడిటేషన్ కార్డులున్నాయి పర్మినెంట్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు, కార్యక్రమాల్లో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి రాష్ట్ర జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలు వెంటనే ఏర్పాటు చేసి కొత్త కార్డులు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వ చర్యలు తీసుకోవాలి. హెల్త్ కార్డులు ఎందుకూ పనికిరావడం లేదు రాష్ట్రంలో దాదాపు 40 వేల హెల్కార్డులు ఉన్నాయి వీటిని కార్పొరేట్ ప్రయివేటు ఆసుపత్రులు గౌరవించడం లేదు. హైదరాబాద్లోని నీమ్స్ మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయి ఇతర ఏ ఆసుపత్రులూ వీటితో చికిత్సను అందించడం లేదు ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు కొత్త విధానం తేచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నది అదే విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలి కంట్రిబ్యూషన్ మాత్రం ప్రభుత్వమే భరించాలి ఇకపోతే జర్నలిస్టుల పై ఇటీవల దాడులు పెరిగాయి. వీటి నిరోధానికి వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీస్, న్యాయ, రెవెన్యూ, సమాచార, జీవీడీ శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలి ఇప్పటికే సర్కారు జీవో ఇచ్చినప్పటికి అమల్లోకి రాలేదు కార్మిక శాఖ పరిధిలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు జలకం మదిలేటి. ఉపాధ్యక్షులు మల్లికార్జున సాగర్. ప్రధాన కార్యదర్శి బచ్చల కూర కూర్మయ్య. కోశాధికారి స్వామి. వీరితోపాటు కమిటీ సభ్యులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మద్దూరు గ్రామస్తులు

**మదూరు గ్రామ శివారులో మైటింగ్ తీయుటను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్20:నారాయణపేట జిల్లా మద్దూరు మండలము మదూరు గ్రామ శివారులో గల సర్వే నెం.110-మైనింగ్ క్రషర్ మిషన్ ద్వారా మైటింగ్ తీయుటను రద్దు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.మద్దూరు గ్రామానికి చెందిన రైతులు మాట్లాడుతూ వారి పంట పొలాలు సర్వే నెం.110 లో మరియు ప్రక్కన చుట్టు భూములు ఉన్నాయి అన్నారు.సర్వే నెంబరులో గుట్ట (రాతి బండ)ఉంది. ఈ సర్వే నెంబరులో గతంలో స్టోన్ క్రషర్ మిషన్ మరియు మైనింగ్ తీయుటకు అనుమతి ఇవ్వడం వలన ఈ సర్వే నెంబరులో చుట్టు ఉన్న దాదాపు 200 ఎకరాల పంటలు క్రషర్ మిషన్ వల్లనే దుమ్ము దూళీ పడి పంటలు నాశనం కావడం జరిగిందన్నారు. పొలాల్లో వ్యవసాయం మాకు జీవనాధారం వేరే బ్రతుకుదెరువు లేదు అన్నారు. మైనింగ్ బ్లాస్టింగ్ వలన బోర్లు ఎండిపోయి మాకు



తీవ్ర నష్టం జరుగుతుంది అన్నారు.మళ్ళీ ఇదే గుట్టలో సర్వే నెం. 110 లో కొత్త కంకర మిషన్ మరియు మైనింగ్ తీయుటకు 'అనుమతులు ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీనివలన రైతులకు తీవ్రమైన నష్టం కల్లి పంటలు నాశనం కావడం వలన మా బతుకులు ఆగమై పోతాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కావున జిల్లా కలెక్టర్ స్పందించి వీటి అనుమతులను రద్దు చేసి మాకు న్యాయం చేయాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ రైతులు నరేందర్, చంద్రశేఖర్, మహేందర్ దస్తప్ప, చందు, శ్రీనివాస్, రాములు, వెంకటప్ప, లద్ద రాజు, బాలరాజ్, ఆంజనేయులు, రాజు, హుసేనప్ప గౌడ్, నాగేందర్ గౌడ్, మునీందర్ గౌడ్, మోహన్, అంజప్ప, హన్మంతూ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

